
AMMA NEWS
డిజిటల్
FLASH EDITION
WWW. AMMADAILY.COM
EVENING 5PM
బుధవారం
8 నవంబర్ 2023



# ఇక తీన్మారే..!

హస్తం గూటికి మల్లన్న కాంగ్రెస్‌కు బిగ్ బూస్ట్

2లో



## ఎర్రచీరలో బుట్టబొమ్మ..

2లో

24 గంటల కరెంట్

# బరాబర్ ఇస్తాం

## కేసీఆర్ ఇస్తున్నట్లు నిరూపిస్తే.. నేను, కంది నామినేషన్లు వేయం

- ఏ సబ్‌స్టేషన్‌కైనా వెళ్దాం..
- సీఎం కేసీఆర్‌కు టీపీసీసీ చీఫ్ రేవంత్ సవాల్
- ధరణి.. కేసీఆర్ కుటుంబానికే కుంకుమ భరణి అయ్యిందంటూ మండిపాటు
- కాళేశ్వరం పేరిట రూ.లక్ష కోట్లు దగా చేశారని ఆగ్రహం
- ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానంటూ స్పష్టీకరణ

2లో



టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. బుధవారం ఆయన ఆదిలాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రజా గర్జన సభలో టీపీసీసీ చీఫ్ పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు కాంగ్రెస్ అభ్యర్థి కంది శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జోగురామన్న అవినీతిపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ సబ్ స్టేషన్ లోకైనా వెళ్దాం.. 24 గంటలు కరెంటు ఇస్తున్నట్టు నిరూపిస్తే నేను నామినేషన్ వేయను. లేకుంటే కేసీఆర్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి అంటూ సవాల్ విసిరారు. 24 గంటలు కరెంట్ ఇస్తున్నట్లు రైతులను మభ్యపెడుతున్నారని ఆరోపించారు.

ప్రత్యేక ప్రతినిధి అమ్మన్యూస్

# 24 గంటల కరెంట్ బరాబర్ ఇస్తాం

## కేసీఆర్ ఇస్తున్నట్లు నిరూపిస్తే.. నేను, కంది నామినేషన్లు వేయం

### సీఎం కేసీఆర్‌కు టీపీసీసీ చీఫ్ రేవంత్ సవాల్



టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. బుధవారం ఆయన ఆదిలాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రజా గర్జన సభలో టీపీసీసీ చీఫ్ పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు కాంగ్రెస్ అభ్యర్థి కంది శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జోగురామన్న అవినీతిపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ సబ్ స్టేషన్ లోకైనా వెళ్దాం.. 24 గంటలు కరెంటు ఇస్తున్నట్టు నిరూపిస్తే నేను నామినేషన్ వేయను. లేకుంటే కేసీఆర్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి అంటూ సవాల్ విసిరారు. 24 గంటలు కరెంట్ ఇస్తున్నట్లు రైతులను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఈ విషయమై ఏ రైతునైనా అడుగుదామని అన్నారు. ధరణి పోర్టల్ కేసీఆర్ కుటుంబానికి కుంకుమ భరణి అయ్యిందని, తప్పనిసరిగా బంగాళాఖాతంలో కలుపుతామని అన్నారు. ధరణిని రద్దు చేస్తే రైతుబంధు రద్దు అవుతుందని కేసీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ధరణి ముసుగులో కేసీఆర్ కుటుంబం హైదరాబాద్ పరిసర భూములను కబ్జా చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ టికెట్లు అమ్ముకుంటున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కోట్ల రూపాయలు ఉన్నోళ్లకే బీఆర్ఎస్ బీజేపీ టికెట్లు ఇస్తే, ఓట్లున్న వారికే కాంగ్రెస్ ఇచ్చిందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రారంభించిన ప్రాణహిత ప్రాజెక్టును కేసీఆర్ దెబ్బ తీశారన్నారు. కాళేశ్వరం పేరిట రూ.లక్ష కోట్లు కేసీఆర్ దిగ మింగారని ఆరోపించారు. కేసీఆర్ ధన దాహానికి ప్రాణహిత ప్రాజెక్టు బలైందన్నారు. కాంగ్రెస్ కట్టిన కడెం, సదర్‌మాట్ ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించు కోలేదన్నారు. దళిత %--% గిరిజనుల పట్ల కాంగ్రెస్‌కు ఉన్న ప్రేమ.. దేశంలో మరే పార్టీకి లేదని రేవంత్ అన్నారు.

### అసైన్డ్, పోడు భూములకు హక్కులు..

రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అసైన్డ్ భూములు, పోడు భూములకు అన్ని రకాల హక్కులు కలిపిస్తామని హామీ ఇచ్చారు. ఆదివాసీ లంబాడీల మధ్య పంచాయతీని కాంగ్రెస్ తీరుస్తుందని తెలిపారు. మిమ్మల్ని కాపాడుకునే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. లంబాడీ ఆదివాసులు తనకు రెండు కళ్ల లాంటివారని.. ఎవరికీ అన్యాయం జరగనివ్వమని హామీ ఇచ్చారు. ఇంద్రవెల్లి సాక్షిగా ప్రమాణం చేస్తున్నా... కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుంటామని అన్నారు. ఇంద్రవెల్లి కాల్పుల్లో చనిపోయిన కుటుంబాలను ఆదుకునే బాధ్యత కాంగ్రెస్‌ది అని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుంటామని రేవంత్ రెడ్డి అన్నారు.









# ఇక తీన్మారే..!

## హస్తం గూటికి మల్లన్న

### కాంగ్రెస్‌కు బిగ్ బూస్ట్

### సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉన్న నేత

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. గెలుపే లక్ష్యంగా పార్టీలు వ్యూహాలకు పదునుపెడుతుంటే.. నేతలు కూడా తమకు కలిసొచ్చే పార్టీలోకి జంప్ అవుతున్నారు. తాజాగా.. చింత పండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మానిక్ రావ్ ఠాక్రే, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో హస్తం గూటికి చేరారు. కొంత కాలంగా ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారనే ప్రచారం జరగ్గా.. ఆ ప్రచారానికి తెర దించుతూ ఆయన హస్తం గూటికి చేరారు. గతంలో బీజేపీ పార్టీలో చేరిన మల్లన్న.. అందులో నుంచి బయటకు వచ్చి అధికార పార్టీతో పాటు బీజేపీపై కూడా తనదైన శైలిలో విరుచుకుపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ సపోర్ట్ చేస్తున్నట్టుగానే.. మల్లన్న తీరు ఉండటం ఆ పార్టీ నేతలతో సత్సంబంధాలు కొనసాగించటంతో హస్తం గూటికి చేరనున్నారనే ప్రచారం జోరుగా సాగింది. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని కేసీఆర్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో పోరాటం చేస్తున్న తీన్మార్ మల్లన్న.. జైలుకు కూడా వెళ్లి వచ్చారు. గతంలో జరిగిన



హుజూర్‌నగర్ ఉపఎన్నికలు, పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఆయన గతంలో మేడ్చల్ నియోజవర్గం నుంచి పోటీ చేయాలని భావించారు. ఇదే విషయంపై కాంగ్రెస్ నేతలతో కూడా చర్చించారు. తాను ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని.. మద్దతు ఇవ్వాలని ఆయన కాంగ్రెస్ నేతలను కోరారు. కానీ ఆ చర్చలు సఫలం కాలేదు. ఏదే ఏమైనా ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉన్న మల్లన్న కాంగ్రెస్ పార్టీలో చేరటం హస్తానికి ప్లస్ అయిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.



## ఎర్రచీరలో బుట్టబొమ్మ..

మలయాళీ ముద్దుగుమ్మ అను ఇమ్మాన్యుయేల్ తన అందం.. అభినయంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయింది. మజ్నూ సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది ఈ సుందరి. తన తదుపరి చిత్రం జపాన్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా ఎర్ర చీరలో కిల్లింగ్ ఎక్స్‌ప్రెషన్స్‌తో పోజులిచ్చిన ఫొటోలు షేర్ చేసింది. నెటిజన్లలో సెగలు రేపుతోంది.